ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# యంగ్ ఎర్త్ లీడర్స్ కోసం పచ్చని దారులు

## స్కూల్ ఎర్త్ క్లబ్ కిచెన్ గార్డెన్ -ముఖ్య అతిథిగా డాక్టర్ దండర్ రాజిరెడ్డి







**ప్రజావినికిడి (రాజేంద్రనగర్):జులై 14,**
పర్యావరణ పరిరక్షణకు పౌష్టికాహారాన్ని కలపడం లక్ష్యంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో,కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చర్ యూనివర్సిటీ సహకారంతో "యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం స్కూల్ ఎర్త్ క్లబ్స్" భాగంగా కిచెన్ గార్డెన్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ దండర్ రాజిరెడ్డి,వైస్ ఛాన్సలర్,కొండా లక్ష్మణ్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్శిటీ,హాజరై విద్యార్థులకు పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు.ప్రతి పాఠశాలలో ఇలాంటి గార్డెన్లు ఉంటే విద్యార్థులు సురక్షితమైన ఆహారం పొందడంతో పాటు పచ్చని వాతావరణంలో ఎదుగుతారని తెలిపారు.కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షులు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, పాఠశాల గార్డెన్లు విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన ఆహారం,సరైన జీవనశైలి అలవాట్లను పెంచుతాయని పేర్కొన్నారు. పౌష్టికాహారం,పచ్చదనం కలిసినప్పుడు బాలల ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రజినీకుమారి మాట్లాడుతూ,ఈ కార్యక్రమం మా పాఠశాలకు ఎంతో ఉపయోగకరమని, విద్యార్థులు తమతోతాము కూరగాయల సాగులో పాల్గొని పౌష్టికాహారాన్ని పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వల్లషు నుండి శ్రీ భగవాన్,శ్రీ చీనా నాయక్, మహీధర ఎఫ్బిఓ డైరెక్టర్ శ్రీ పంకజ్ రెడ్డి, కోరమండల్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ జీవి సుబ్బారెడ్డి,కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ నుండి ప్రశాంత్,పాఠశాల సిబ్బంది,సిజిఆర్ ప్రతినిధులు, స్థానిక సమాజం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత, పౌష్టికాహారం, పచ్చదనం ఇవన్నీ విద్యార్థులలో చిన్ననాటి నుంచే ముద్రితమై ఉంటే వారు ఆరోగ్యంగా ఎదిగి సమాజానికి ఉపయోగపడతారని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలంగాణ గవర్నమెంట్ క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్

# క్రిస్టియన్ మైనార్టీ ని కలిసిన నియోజకవర్గ పాస్టర్లు..






**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోలాన్ హనుమంత్ రెడ్డి కాంగ్రెస్ క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ కోఆర్డినేటర్ కల్లోజి రవికుమార్ సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బరియల్ గ్రౌండ్స్ కమ్యూనిటీ హాల్స్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు విషయాల గురించి క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ దీపక్ జాన్ కి మేడ్చల్ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ డిస్టిక్ ఆఫీసర్ కాంతమ్మ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.వారు మాట్లాడుతూ, అర్హులైన వారందరికీ ఈ యొక్క సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని దానికి మా సహకారం ఎప్పుడు ఎల్లప్పుడూ ఉంటుంది అని హామీ ఇవ్వడం జరిగింది.క్రిస్టియన్ మైనారిటీ కుత్బుల్లాపూర్ కాన్స్టెన్సీ రివైవల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ.డా.గోడిశేఖర్ జనరల్ సెక్రెటరీ బిషప్ ఎం.ఎస్ పీటర్ ట్రెజరర్ పాస్టర్ దయానిధి, పీటర్,బ్రదర్ ఆనంద్ బాబు,రెవ.డేవిడ్, ఫాదర్ సీహెచ్. బెల్తాజర్ రాజ్,బ్రదర్ ఎం.చిన్నపరెడ్డిరెవ. జి.రాజశేఖర్ పాల్గొన్నారు.

## బట్టల షాపులో పరిమితికి మించిఎక్కడంతో

# కుప్ప కూలిన లిఫ్ట్

### పలువురికి గాయాలు





**ప్రజావినికిడి,(సంగారెడ్డి):**
సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పరిధిలోని బీరంగూడ కమాన్ సమీపంలో ఓ బట్టల షో రూమ్ లో పరిమితికి మించి లిఫ్ట్ లో ఎక్కడంతో ఒక్కసారిగా కుప్పకూలింది.ఈ ఘటనలో ఏడు మందికి గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.రామచంద్రాపురంలోని బీరంగూడ కమాన్ వద్ద గల స్రవంతి సిల్క్స్ బట్టల షోరూంలో లిఫ్ట్ కుప్పకూలింది. ఎనిమిది మంది కెపాసిటీ గల లిఫ్ట్ లో 14 మంది మూడో అంతస్తుకు వెళ్లేందుకు ఎక్కారు.స్టిక్కరింగ్ పనిచేసేందుకు వచ్చిన 14 మంది లో లిఫ్ట్ ఎక్కి 7 మంది గాయాలకు గురయ్యారు.స్థానిక పనీషియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ,నిన్న రాత్రి పనికోసం వచ్చామని ఈ రోజు పని పూర్తి చేసుకొని వెళదామనుకొన్నాము కానీలిస్టులో మేము 14 మంది ఎక్కడంతో లిఫ్ట్ ఒక్కసారిగా కూలి పోయిందన్నారు.షాపు యజమాని గాయపడ్డ వారికి తగిన చికిత్స చేయిస్తామన్నారు అవసరమైతే వేరే ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేస్తామన్నారని తెలిపారు. లిఫ్ట్ కెపాసిటీ 8 కాగా 14 మంది లిఫ్ట్ ఎక్కడంతో ఓవర్ లోడ్ అయి ప్రమాదం జరిగినట్లు సమాచారం.

## సి వి ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోలీస్ అకాడమీక్ ను

# ప్రారంభించిన దేప భాస్కర్ రెడ్డి..







**ప్రజావినికిడి,(దిల్ సుఖ్ నగర్):**సోమవారం రోజు దిల్?సుఖ్?నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న (సి వి రెడ్డి) సి వి రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోలీస్ అకాడమీక్ ను ప్రారంభించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు %o% టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, కళ్యాణ్,పెద్దపూర సైదులు, జంగారెడ్డి,శ్రీధర్ డైరెక్టర్లు వెంకట్ చోళ,మహేశ్వర్ రెడ్డి,సాయి రెడ్డి,జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతుల పలు సమస్యల పైన

# ఒంటెద్దు నరేందర్ సీఈవో అలోకే కుమార్ కు వినతి



**ప్రజావినికిడి,(యాదాద్రి):**
సోమవారంరోజు మాజీ తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులైన ఒంటెద్దు నరేందర్ సహకారంతో తెలంగాణ సంచార జాతుల మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కోట అనిత ఎల్లమ్మ కలిసి తెలంగాణ ఎంబీసీ సీఈవో అలోకే కుమార్ తో తన చాంబర్లో సమావేశం అయ్యారు.సంచార జాతుల సమస్యలు గురించి చర్చించినారు.
వివిధ జిల్లాలలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్లు సహకరించిన విషయం గురించి
ఎంబీసీ సీఈవో సహకారంతో తెలంగాణ సంచార జాతుల మహిళ సంక్షేమ సంఘం ద్వారా యాదాద్రి నిర్మల్ నిజామాబాద్ జగిత్యాల జిల్లాలలో సంచార జాతులలో అత్యంత వెనుకబడిన కులం పోచమ్మల పెద్దమ్మలవాన్లు నివసిస్తున్న ప్రాంతాలకు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్స్ తహసిల్దార్ ని సందర్శింప చేసి నేటికీ దేరెల కింద జీవిస్తున్న పరిస్థితిని చూసిన బీసీ వెల్ఫేర్ ఆఫీసర్స్ వారి జిల్లా కలెక్టర్ల దృష్టికి జాతుల జీవన పరిస్థితి గురించి కలెక్టర్లతో చర్చించి తప్పకుండా ఇంటి స్థలం పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లుల లోన్లు ఇచ్చి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని కలెక్టర్లను రిక్వెస్ట్ చేశారు.ఈ విషయం గురించి ఎంబీసీ సీఈఓ కు అలాగే వారి సిబ్బంది అయినా డిస్ట్రిక్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్స్ కి కృతజ్ఞతలు తెలియజేయడమైనది నేటికీ ప్రభుత్వ పోరంబోకు భూమిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న సంచార జాతులకు ప్రత్యేకంగా ఇండ్ల పట్టాలు ఇంటి నిర్మాణం చేసే విధంగా 33 జిల్లాల కలెక్టర్లకు లెటర్స్ పంపిస్తానని సీఈవో హామీ ఇచ్చారు.ఎన్ని సమస్యలున్న ప్రభుత్వ వసతి గృహాలలో పిల్లలు విద్య అభ్యసించే విధంగా మీ జాతుల నాయకులు కృషి చేయాలని నాయకులకు సూచన చేశారు.

# సెంట్రింగ్ సామాగ్రిపై పోలీసుల దాడి..

### రూ.5 లక్షల విలువైన వస్తువుల స్వాధీనం..




**ప్రజావినికిడి,(అమీన్‌పూర్):జులై 14,**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ స్కాఫోల్డింగ్, సెంట్రింగ్ మెటీరియల్‌పై పోలీసులు దాడి నిర్వహించారు. ఒఆర్ఆర్ (ఔటర్ రింగ్ రోడ్) వద్ద నిల్వ ఉంచిన రూ.5 లక్షల విలువైన నిర్మాణ పరికరాలను అమీన్పూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో తొమ్మిది మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల కథనం ప్రకారం జూన్ 21,22 తేదీలలో ఈ అక్రమ నిల్వలపై కేసు నమోదు చేసిన అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో అంజన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన వివిధ రకాల నిర్మాణ సామగ్రిని గుర్తించారు.వీటిలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించే పలు రకాల పైపులు,గోడల బార్లు,స్కాఫోల్డింగ్ వస్తువులు,ఇతర నిర్మాణ పరికరాలు ఉన్నాయి.ఈ అక్రమ నిల్వపై స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. రహదారుల సమీపంలో ఇలాంటి మెటీరియల్ నిల్వ చేయడం వల్ల ప్రజలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని పోలీసు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా పటాన్చెరు డీఎస్పీ ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ,నిందితులను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న నిర్మాణ సామగ్రిని స్వాధీనం చేసుకున్నాం.ఈ కేసును చాకచక్యంగా విచారించి నిందితులను అరెస్ట్ చేసిన అమీన్పూర్ సీఐ నరేష్,ఎస్ఐలు,క్రైం సిబ్బందిని అభినందిస్తున్నానని తెలిపారు.పోలీసులు ఈ ఘటనపై మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.


## బాచుపల్లి నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి. సతీష్ కుమార్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ డిప్యూటీ మేయర్,మాజీ కార్పొరేటర్లు,మాజీ కో ఆప్షన్ సభ్యులు..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా పదివి భాధ్యతలు చేపట్టిన సి.సతీష్ కుమార్ ని నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ పెద్దిరెడ్డి సుజాత, బాలాజీ నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం,అభిషేక్ రెడ్డి, చంద్రగిరి జ్యోతి సతీష్, నాయకులు కుమార్ రెడ్డి,దూసకంటి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## సుభాష్ నగర్ డివిజన్ గంపల బస్తీలో అక్రమ రసాయన గోదాములను వెంటనే తొలగించాలి..

### డిసి నరసింహ కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ లోని గంపల బస్తీలో ఇష్టానుసారంగా అక్రమ రసాయన గోదాములను రోడ్లు ఆక్రమించి అక్కడ నిలువ చేస్తున్న రసాయన డ్రమ్ములను వెంటనే తొలగించి ట్రాఫిక్ సమస్యలు ఎత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి డివిజన్ ప్రజలతో జిహెచ్ఎంసి లో డిసి.నరసింహ కు వినతి పత్రం అందజేశారు. గంపల బస్తీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీనికి డిసి సనుకూలంగా స్పందించి మంగళవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రసాయన డ్రమ్ములతో పాటు అక్రమ షెడ్లను కూడా తొలగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

